మురుగునీటి మళ్లింపు పనుల్లో జాప్యం!

- ₹3కోట్లతో చేపట్టేందుకు టెండర్ల పూర్తి
- మూడు నెలలు కావస్తున్నా ప్రారంభం కాని పనులు
- తనిఖీల పేరుతో ఇంజినీరింగ్ అధికారుల కాలయాపన

వేములవాడ, నవంబర్ 5: పట్టణంలోని మురుగునీరు గుడి చెరువులో కలువకుండా గత ఆగస్టు 9న ₹3కోట్లతో పనులు ప్రారంభించారు. అయితే ఇప్పటివరకు పనులు ముందుకుసాగడం లేదు. వేములవాడలో ప్రతినిత్యం దాదాపు 60లక్షల లీటర్ల మురుగునీటి వ్యర్థాలు వస్తుండగా, ప్రధానంగా 15 లక్షల లీటర్ల నీరు కట్టు కాలువ నుంచి గుడి చెరువులోకి వెళ్తున్నాయి. టెండర్ ప్రక్రియ పూర్తి చేసి.. తనిఖీల పేరుతో అధికారులు చేస్తున్న జాప్యంతో పనులు ముందుకుసాగడం లేదనే ఆరోపణలున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో గుడి చెరువులోకి కూడా వరద చేరుకోవడంతో ఎఫ్‌టీఎల్ ఆనుకొని వేయాల్సిన పైప్‌లైన్ పనులు ఆలస్యమవుతోందని మున్సిపల్ అధికారులు అంటున్నారు.

వేములవాడ పట్టణంలోని వీవీపీ రహదారిలో గుడి చెరువులో కలుస్తున్న మురుగు నీరు

ప్రతిరోజూ 15లక్షల లీటర్ల మురుగునీరు

వేములవాడ గుడి చెరువులోకి ప్రతిరోజూ దాదాపుగా 15లక్షల మురుగునీరు కలుస్తోంది. పట్టణంలో ప్రతినిత్యం వేములవాడ పట్టణంలో 60లక్షల లీటర్ల మురుగు నీరు వెలుబడుతోందని మున్సిపల్ అధికారులు తెలిపారు. కట్టుకాలువ, భగవంతరావు నగర్‌కాలనీతోపాటు 16చోట్ల మురుగు నీరు సుమారు ప్రతిరోజు 15లక్షల మీటర్లు గుడి చెరువులో కలుస్తోందని అధికారులు అంచనా వేశారు. మున్సిపల్ నిధులు ₹3కోట్లతో మురుగు నీటి పనుల మళ్లింపుకు గత ఆగస్టులో టెండర్ ప్రక్రియను పూర్తి చేశారు. ఆగస్టు 9న పనుల ప్రారంభానికి కూడా శిలాఫలకం వేశారు. మూడు నెలల్లో కావస్తున్న పనులు మాత్రం ముందుకుసాగడంలేదని ఆరోపించారు.

2.2కిలోమీటర్లతో అండర్ గ్రౌండ్ పైప్ లైన్

కట్టు కాలువ నుంచి జగిత్యాల బస్టాండ్ వరకు మురుగు నీటిని అండర్ గ్రౌండ్ పైపు లైన్ ద్వారా తరలించనున్నారు. రెండు అడుగుల డయాగ్రామ్ గల పైప్ లైన్ ద్వారా 2.2కిలోమీటర్ల మేర పైపులైన్ నిర్మాణం చేపట్టి మురుగునీటి మళ్లింపు చేయనున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో గుడి చెరువు పూర్తిస్థాయి నీటితో నిండి ఉండగా ఎఫ్‌టిఎల్ హద్దుల నిర్ణయించి దాని వెంట పైప్ లైన్ నిర్మాణం చేపట్టనున్నారు. ఇక గుడి చెరువులోనూ సేకరించిన పార్కింగ్ స్థలం నుంచే జగిత్యాల బస్టాండ్ వరకు పైప్ లైన్ వేయనున్నారు. పనుల ప్రారంభానికి ముందే అండర్ గ్రౌండ్ ద్వారా వేసే పైప్‌లను సదరు మున్సిపల్ విభాగం ఇంజినీరింగ్ అధికారులు తనిఖీ చేసి అనుమతించిన తర్వాతే పనులు ప్రారంభించనున్నారు. ఇప్పటికే పైపులు తయారవుతున్న ఫ్యాక్టరీకి వెళ్లి అధికారులు రెండుసార్లు తనిఖీలు చేశారని సదరు విభాగం అధికారులు వెల్లడించారు. మరోవైపు గుడి చెరువులో నీటి నిల్వలు ఉన్నందున ఎఫ్‌టీఎల్‌కు కూడా సదరు విభాగం అధికారులు నిర్ణయించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరామని వారు తెలిపారు.

త్వరలోనే పనులు ప్రారంభిస్తాం

ఇంజినీరింగ్ రాష్ట్రస్థాయి అధికారులు పనుల ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నరు. అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా పను లు చేపట్టాల్సి ఉండ గా, ఇప్పటికే తనిఖీలు చేశారు. గుడి చెరువులోకి భారీగా వరద నీరు చేరినందున హద్దులు నిర్ణయించాల్సి ఉంది. పైప్‌ల తనిఖీలు పూర్తవగా, రెండు మూడు రోజు ల్లో హద్దులు పూర్తి చేసి.. పనులను త్వర గా ప్రారంభిస్తాం. కాంట్రాక్టర్ కూడా పను లు ప్రారంభిం చేందుకు సిద్ధంగా ఉన్నారు.

- అన్వేశ్, మున్సిపల్ కమిషనర్

సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ: ఎస్పీ

ఇల్లంతకుంట, నవంబర్5: నేరాల నియంత్రణ కోసం గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ అఖిల్‌మహాజన్ పేర్కొన్నారు. మంగళవారం వల్లంపట్ల గ్రామంలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. కేసుల ఛేదనకు సీసీ కెమెరాలు దోహదం చేస్తాయన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకురావడం అభినందనీయమన్నారు. గ్రామ ప్రధాన కూడళ్లలో మొత్తం ఏడు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించారు. సిబ్బంది పనితీరు బాగుందని అభినందించారు. తర్వాత పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. పోలీస్ సిబ్బంది పరేడ్ నిర్వహించగా పరిశీలించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచాలన్నారు. ఎవరైనా గంజాయి విక్రయించినా, సేవించినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు గానీ 100కు డయల్ చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇక్కడ డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ మొగిలి, ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

చందుర్తి, నవంబర్ 5: ఉమ్మడి కరీంనగర్ జిల్లా జోనల్ స్థాయిలో రీజినల్ స్పోర్ట్స్ సెంటర్‌లో నిర్వహించిన లాంగ్‌జంప్, హైజంప్, అథ్లెటిక్స్ పోటీల్లో నర్సింగాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అర్శనపెల్లి అక్షయ (తొమ్మిదో తరగతి) ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా అక్షయను హెచ్‌ఎం జితేందర్, పీఈటీ అనిత, ఉపాధ్యాయులు అభినందించారు.

ధాన్యం కేటాయించండి

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంకు గ్యారంటీలు ఇచ్చేందుకు పారాబాయిల్డ్ రైసుమిల్లర్లు ముందుకొచ్చారు. నిబంధనల ప్రకారం నడుచుకుంటామని, తమకు ధాన్యం కేటాయించాలంటూ మంగళవారం అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌ను కలిసి లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చారు. ఈ సందర్భంగా మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చేపూరి నాగరావు, బుస్స శ్రీనివాస్ మాట్లాడుతూ, తమకు కేటాయించిన ధాన్యానికి మాత్రమే బ్యాంకు గ్యారంటీ ఇస్తామని స్పష్టం చేశారు. సన్న ధాన్యం అసలే కేటాయించవద్దన్నారు. 2023-24 రబీ సీజన్ నిల్వల ప్రతిపాదికన పారాబాయిల్డ్ రైస్‌మిల్లర్లకు ధాన్యం కేటాయించాలని అదనపు కలెక్టర్‌ను కోరినట్లు వారు తెలిపారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్, నవంబర్ 5: తెలంగాణ ఆర్టీసీ కార్మికుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీజీ ఆర్టీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రాంరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సిరిసిల్లలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. 11నెలలు కావస్తున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరించి, 2021వేతన సవరణ చేయాలని, కొత్త నియామకాలు చేపట్టి, మహాలక్ష్మి పథకానికి సంబంధించి ప్రతినెల రూ.350కోట్లు విడుదల చేయాలన్నారు. ఇక్కడ ఎం లక్ష్మణ్, జీపీ సింగ్, పీ దేవయ్య, ప్రకాశ్, శ్రీనివాస్, రఘునాయక్, మదన్, గణేశ్, బీ శ్రీనివాస్, శ్రీహరి, ప్రవీణ్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న సెస్ వైస్ చైర్మన్

కోనరావుపేట, నవంబర్ 5: విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి పేర్కొన్నారు. మండల కేంద్రంలో భూక్యారెడ్డి తండాకు చెందిన భూక్యా కిశోర్ గతంలో విద్యుదాఘాతంతో మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులకు సెస్ సంస్థ ద్వారా మంజూరైన రూ.5లక్షల విలువైన చెక్కును అతడి భార్య విజయకు అందజేశారు. ఇక్కడ ఏఈ దివ్య, ఎల్లారెడ్డిపేట సెస్ మాజీ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి, లైవ్ జిల్లా అధ్యక్షుడు నరేశ్, నేతలు లకావత్ తిరుపతి, రవి తదితరులు ఉన్నారు.

చోరీ కేసులో మూడేండ్ల జైలు

గాంధీచౌక్, నవంబర్ 5: చోరీ కేసులో ఒకరికి మూ డేండ్ల జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల ప్రథమశ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ మంగళవారం తీర్పుచెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. సిరిసిల్లకు చెందిన వేముల బాలకిషన్ తన ఇంట్లో చోరీ జరిగిందని 2023 నవంబర్ 11న పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి చోరీకి పాల్పడిన సిరిసిల్లకు చెందిన వుడారి రాజును అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. పీపీ సందీప్ కేసు వాదించగా, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నరేశ్ సాక్షులను ప్రవేశపెట్టారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ నిందితుడికి జైలుశిక్ష విధించారు.

గంజాయి విక్రేతకు ఏడాది జైలు

గంజాయి విక్రేతకు ఏడాది జైలుశిక్ష విధిస్తూ సిరిసిల్ల ప్రథమశ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ మంగళవారం తీర్పుచెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. సిరిసిల్లకు చెందిన ఐలవేని సుమన్ గంజాయి విక్రయిస్తుండేవాడు. సమాచారం మేరకు 2023 సెప్టెంబర్ 8న సుమన్‌ను తనిఖీ చేయగా గంజాయి లభించింది. విచారణ అనంతరం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశా రు. పీపీ సందీప్ వాదించగా, కానిస్టేబుల్‌సాక్షులను ప్రవేశపెట్టారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ నేరం రుజువు కావడంతో నిందితుడికి శిక్ష విధించారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NIZAMABAD.
ARB/Dispute No.204 of 2024
Between:
Chaitraratha Chits Pvt.Ltd., Kamareddy Br. ...Disputant
And
Mr. GANTA ASHOK & others ... Opponents
NOTICE
To,
Opponent No.4
4. SYED HAMMED, S/O. AKHRAM, Age: 57 Years, Occ: Office Sub-Ordinate SC (AH) at Kothapalle, R/o. H.No.4-4-62, Vill & Mdl: Gambhiraopet, Dist. Rajanna Siricilla.
Take notice that the above dispute is filed against you and others for recovery of money. Summons were issued to you, but you have failed to receive the same. The above Dispute is Posted on 20-11-2024 for your appearance. On that day you have to appear in person at 10-00 A.M. before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

వ్యసనాలకు దూరంగా ఉండాలి

వీర్నపల్లి, నవంబర్ 5: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సీఐ శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. వన్‌పల్లిలో ఏర్పాటు చేసిన మీ కోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజల చెంతకే పోలీసు సేవలు అందిస్తూ భరోసానిస్తున్నామని పేర్కొన్నారు. యువతీయువకులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకుసాగాలన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. ఇక్కడ ఎస్ఐ ఎల్లాగౌడ్, హెడ్‌కానిస్టేబుల్ లచ్చయ్య, కానిస్టేబుల్ మల్లాగౌడ్, సిబ్బంది ఉన్నారు.

ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

- మిల్లర్ల దింపుకోకుంటే గోదాములకు తీసుకెళ్లాలి
- ధాన్యం కొనుగోళ్ల వివరాలు ప్రతిరోజూ అందించాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- వరి ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష

ధాన్యం సేకరణపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

కలెక్టరేట్, నవంబర్ 5: రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని.. ఒకవేళ మిల్లర్లు ధాన్యం దింపుకోకుంటే వెంటనే తాత్కాలిక గోదాములకు తీసుకెళ్లాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోళ్లపై మంగళవారం సమీకృత కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, లోడింగ్ ప్రక్రియ, ధాన్యం తరలింపునకు వాహనాల ఏర్పాట్ల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటి వరకు 246కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు తరలించే విధంగా కార్యాచరణ అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా రైస్‌మిల్లర్లు ధాన్యం దించుకోవడానికి ఇష్టపడని పక్షంలో వెంటనే ప్రభుత్వం గుర్తించిన తాత్కాలిక (ఇంటర్మీడియట్) గోదాములకు తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అప్పెరల్ పార్క్‌లోని గోదాములను తాత్కాలిక గోదాములుగా గుర్తించామన్నారు. అనంతరం వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇక్కడ డీఆర్డీవో శేషాద్రి, డీసీఎస్‌వో వసంతలక్ష్మి, డీఎం సివిల్‌సప్లయి రజిత, డీసీవో రామకృష్ణ, డీఎంఎస్ మెప్మా రాజేశం, సెంటర్ ఇన్‌చార్జి శ్రీనివాస్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

సిరిసిల్ల రూరల్, నవంబర్5: రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ పేర్కొన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధి పెద్దబోనాల, ముష్టిపల్లి, సర్దాపూర్, చిన్నబోనాల గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన సందర్శించి, మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ఇక్కడ ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రం సందర్శన

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 5: బొప్పాపూర్‌లోని కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ మంగళవారం సందర్శించారు. ఇప్పటి వరకు ఎంత ధాన్యం సేకరించారు, ఇంకెంత మిగిలి ఉన్నదని ఆరా తీశారు. రైతులకు ఇబ్బందుల్లేకుండా వసతులను కల్పించాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం విక్రయించాలని ఆయన సూచించారు. ఇక్కడ పీఏసీఎస్ డైరెక్టర్ ల్యాగల సతీశ్‌రెడ్డి, నాయకుడు ఇల్లెందుల శ్రీనివాస్‌రెడ్డి, సెంటర్ నిర్వాహకులు, రైతులు ఉన్నారు.

వేములవాడ రూరల్, నవంబర్ 5: చెక్కపల్లి, అనుపురంలో గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్లు సుజాత, మహేశ్ మంగళవారం పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్ల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. తేమశాతం వచ్చేంతవరకు వడ్లను ఆరబెట్టాలన్నారు. తేమశాతం వచ్చిన వడ్లను ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని వారు సూచించారు.

సుద్దాలలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

సుద్దాలలో ధాన్యం తూకం వేస్తున్న సింగిల్ విండో వైస్ చైర్మన్

కోనరావుపేట, నవంబర్ 5: కొలనూర్ సింగిల్ విండో పరిధిలో సుద్దాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాశవేని మహేశ్‌యాదవ్ ప్రారంభించారు. ఇక్కడ సీఈవో రాజేశం, నేతలు ఎల్లయ్య, బాల్‌రాజు, గంగయ్య, రాజు, మహేశ్, తదితరులు ఉన్నారు.

టీపీయూఎస్ నాయకుల ధర్నా

కలెక్టరేట్, నవంబర్ 5: డీఏ విడుదల చేసి.. పీఆర్సీని వెంటనే ప్రకటించాలని కోరుతూ మంగళవారం కలెక్టరేట్ ఎదుట టీపీయూఎస్ నాయకులు ధర్నాచేశారు. ఇక్కడ టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు గసికంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి లెంకల జయకృష్ణ, రాష్ట్ర కార్యదర్శులు జగన్‌మోహన్, కటకం శ్రీనివాస్, జిల్లా, మండల బాధ్యులు రవి, శ్రీనివాస్, తిరుపతి, రమేశ్, అంజన్న, లక్ష్మణ్ ఉన్నారు.

సర్కారు బడిలో నాగుపాము

తెలంగాణ చౌక్, నవంబర్ 5: సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోకి మంగళవారం నాగుపాము రావడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. మధ్యాహ్న సమయంలో విద్యార్థులు సౌచాలయానికి వెళ్లగా, అక్కడ నాగుపామును చూసి భయపడ్డారు. వెంటనే ఉపాధ్యాయులకు చెప్పడంతో వారు పామును చంపివేయడంతో విద్యార్థులు ఊపిరిపీల్చుకున్నారు. ఎవరికీ ప్రమాదం జరగలేదని ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌రావు తెలిపారు.

పర్శ హన్మాండ్లుకు పరామర్శ

గంభీరావుపేట, నవంబర్ 5: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లును మంగళవారం శ్రీగాధలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పరామర్శించారు. హన్మాండ్లు తండ్రి నర్సయ్య రెండు రోజుల క్రితం మృతిచెందగా, బాధిత కుటుంబానికి ఆయ్య ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇక్కడ బీఆర్‌ఎస్ నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, రాజు తదితరులు ఉన్నారు.

మత్తుకు బానిసకావద్దు

బోయినపల్లి, నవంబర్ 5: యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని జిల్లా కళాకారులు కోరారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీఆర్వో ఆధ్వర్యంలో మంగళవారం కొత్తపేటలో కళాకారులు ప్రదర్శన ఇచ్చారు. ఇక్కడ సాంస్కృతిక బృందం నేత పొత్తూరి రాజు కళాకారులు పొత్తూరి రాజు, గడ్డం దేవయ్య, పూడూరి సంజీవ్, అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నెర లావణ్య, శిరీష ఉన్నారు.

ఈజీఎస్ పనుల తనిఖీ

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 5: కోరుట్లపేటలో చేపట్టిన ఈజీఎస్ పనులను నేషనల్ లెవల్ మానిటరింగ్ బృందం తనిఖీలు చేపట్టింది. మంగళవారం ఈజీఎస్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, నేషనల్ సోషల్ అసిస్టెంట్ ప్రోగ్రాం, నేషనల్ రూరల్ లైవ్‌లీవుడ్ ప్రోగ్రాం పనులపై వివరాలు సేకరించారు. ఇక్కడ టీం లీడర్ ఎస్పీ సునీల్‌కుమార్, సభ్యులు స్నేహనజీబ్, ఏపీడీ నర్సింహులు, డీపీఎం సుధారాణి, ఎంపీవో జోగం రాజు, ఏపీవో కొమురయ్య ఉన్నారు.

మహా కవి, అక్షర సేనాని దాశరథి

వేములవాడ, నవంబర్ 5: మహాకవి అక్షర సేనాని దాశరథి.. అని ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం విక్కుర్తి లక్ష్మీనారాయణ కొనియాడారు. మంగళవారం పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దాశరథి కృష్ణమాచార్య వర్ధంతిని నిర్వహించారు. పాతికేళ్ల వయసుకే మహాకవిగా దాశరథి కీర్తి గడించారని కొనియాడారు. ఇక్కడ ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, బుడంగారి విజయ, విద్యార్థులు ఉన్నారు.

పెండ్లిండ్లకు ఆర్టీసీ భలే ఆఫర్

వేములవాడ రూరల్, నవంబర్ 5: పెండ్లిండ్ల కోసం ఆర్టీసీ బస్‌ను బుక్ చేసుకున్న వారికి భారీ తగ్గింపులు చేసినట్లు వేములవాడ ఆర్టీసీ డీఎం శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేములవాడ పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఆర్టీసీ బస్సులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మ్యారేజ్, ఇతర శుభకార్యాలకు బస్ కిరాయి రేట్లను భారీగా తగ్గించామన్నారు. పల్లె వెలుగు బస్సులు 200కిలోమీటర్ల ప్రయాణానికి పాత రేటు ₹16,700 ఉండగా ప్రస్తుతం ₹12,220కి తగ్గించామన్నారు. వంద కిలోమీటర్లకు పికప్ అండ్ డ్రాపింగ్‌కు గతంలో ₹12వేలు ఉండగా, ప్రస్తుతం ₹9,360కి తగ్గించామని తెలిపారు. ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్‌లగ్జరీ బస్సులకు దాదాపు 20శాతం కిరాయి ధరలను తగ్గించామన్నారు.

సంఘాలు-కార్యవర్గాలు

ముస్తాబాద్ నవంబర్ 5: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండలశాఖ నూతన కార్యవర్గాన్ని మంగళవారం మండల కేంద్రంలో ఎన్నికల పరిశీలకుడు దేవిరెడ్డి హన్మంతరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఓలాద్రి యెల్లారెడ్డి, కార్యదర్శిగా దరిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా వేముల శ్రీనివాస్, కొండా వెంకటేశ్వర్లు, ఆరేటి బాల్‌రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నామాపూర్‌లో కేటీఆర్ సేన కార్యవర్గం

ముస్తాబాద్, నవంబర్ 5: కేటీఆర్ సేన నామాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడిగా యారపు అశోక్‌ను నియమించినట్లు మండలాధ్యక్షుడు వంగూరు దిలీప్ తెలిపారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడిగా యారపు అశోక్, ఉపాధ్యక్షుడిగా గుణాల రాజాగౌడ్ నియమించారు. ఇక్కడ కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తాడేపు అనిల్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కొత్తపల్లి నారాయణ , మైనార్టీ సెల్ అధ్యక్షుడు వకీల్, కరెడ్ల మల్లారెడ్డి శీలం స్వామి, జహంగీర్ బాలచంద్రం, ప్రధాన కార్యదర్శి కాడమంచి దేవేందర్ రామస్వామి, రాజాబాబు ఉన్నారు.

ఆటోడ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ): రోడ్డున పడ్డ తమ బతుకులకు సర్కారు భరోసా కల్పించే విధంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆటో డ్రైవర్ల సంఘం జేఏసీ అధ్యక్షుడు అల్లె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో మంగళవారం తలపెట్టిన మహాధర్నాకు జిల్లా నుంచి 200మంది ఉదయం బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉచిత బస్సు ప్రయాణంతో ఆటోలు నడవడం లేదన్నారు. రూ.12వేల జీవనభృతి ఇస్తామని చెప్పిన సర్కారు ఇంతవరకు ఇవ్వలేదన్నారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇక్కడ ఉపాధ్యక్షుడు కొండ దేవయ్య, ఎల్లారెడ్డిపేట మండలాధ్యక్షుడు పూదరి దేవరాజు, హరీశ్, కకయ్య, జబ్బార్, ఎస్‌కే ఖాన్, తదితరులు ఉన్నారు.

కోనరావుపేట, నవంబర్ 5: చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా ఆటో జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన మహా ధర్నాకు మండల హనుమాన్ ఆటో యూనియన్ సభ్యులు తరలివెళ్లారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సిరిసిల్ల టౌన్, నవంబర్5: సిరిసిల్ల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దూస భూమయ్య తండ్రి రాజయ్య మంగళవారం మృతి చెందగా, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇక్కడ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి, మాజీ చైర్మన్ గాజుల బాలయ్య, పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షుడు గాజుల బాలయ్య, తదితరులు ఉన్నారు.

స్థానిక అవసరాలకు ఇసుక ఇవ్వాలి

ఇల్లంతకుంట, నవంబర్ 5: స్థానిక అవసరాల కోసం ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వాలని మంగళవారం బీఆర్‌ఎస్ నేతలు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి మాట్లాడుతూ, అత్యవసర నిర్మాణాలకు ఇసుక కోసం నెలలపాటు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అత్యవరాల కోసం ట్రాక్టర్ ట్రిప్పు ఇసుకకు ₹4వేల నుంచి ₹5వేల వరకు ఇవ్వాల్సి వస్తుందన్నారు. ఇక్కడ నేతలు చందన్, వెంకటరాంరెడ్డి, సలీం, రఘు, శ్రీకాంత్, ఐలేశ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
CHANGE OF NAME
★ I, BANOVATH SANGEETHA alias SANGEETHA BANOTH, W/o. Banovath Rajesh, R/o. 6-42, Potharam, Kathalapur, Mandal Jagitial, Telangana-505 306. Changed My Name to BANOVATH SANGEETHA.
NT-339382

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

చందుర్తి: మూడపల్లిలోని కేంద్రంలో వడ్లు కొంటున్న వ్యాపారస్తులు

ఎల్లారెడ్డిపేట: బొప్పాపూర్‌లో బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఏఎంసీ వైస్‌పర్సన్ భర్త గౌస్

ధాన్యం దళారులపాలు

- కొనుగోలు కేంద్రంలో దర్జాగా వడ్లు కొంటున్న ప్రైవేట్ వ్యాపారులు

చందుర్తి, నవంబర్ 5: ప్రభుత్వం పది రోజుల క్రితం అట్టహాసంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించింది. అయితే ఇప్పటి వరకు వరి ధాన్యం కాంటా వేయలేదు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఓ వైపు అకాల వర్షాలు వెంటాడుతుండడంతో కర్షకులు ఏడికోకాడికి ధాన్యాన్ని తెగ నమ్ముకుంటున్నారు. ప్రభుత్వంపై నమ్మకం లేకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యాన్ని విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో వ్యాపారులు ఏకంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు వచ్చి ధాన్యాన్ని తూకం వేస్తున్నారు. సోమ, మంగళవారాల్లో మండల వ్యాప్తంగా సుమారు ఐదు లారీల ధాన్యాన్ని కొనుగోలు చేసి తరలించారు. .

కొనుగోళ్లపై వివరాలు అడిగితే అడ్డగింత

ఎల్లారెడ్డిపేట, నవంబర్5: ధాన్యం బ్రోకర్ల పాలుకావడంతో అసహనం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులు, రైతులపై ఏఎంసీ చైర్‌పర్సన్ సాబేరా బేగం భర్త గౌస్ జులుం ప్రదర్శించారు. వివరాల్లోకి వెళ్తే.. మంగళవారం బొప్పాపూర్ శివారులోని సర్వాయిపల్లి కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్ల తీరును పరిశీలించేందుకు వచ్చిన అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ముందే వాగ్వా దం జరిగింది. అప్పటికే సగానికి పైగా ధాన్యం బ్రోకర్ల పాలైందని మిగిలిన ధాన్యం, సన్న ధాన్యం కొనుగోల్లెప్పుడని అదనపు కలెక్టర్‌కు బీఆర్ఎస్ నాయకులు మొర పెట్టుకున్నారు. దీంతో రెచ్చిపోయిన ఏఎంసీ చైర్‌పర్సన్ భర్త షేక్‌గౌస్ అర్థం లేని వాదన చేశారు. రైతులు, బీఆర్ఎస్ నాయకులు మొలకలొచ్చిన ధాన్యం అడిషనల్ కలెక్టర్‌కు చూపించి గౌస్ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అధికారం ఉందన్న అహంకారంతో అజ్ఞానంతో మాట్లాడుతున్న తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అదనపు కలెక్టర్ ఇరువర్గాలను శాంతింపజేసి అక్కడ నుంచి వెళ్లిపోయారు.

రాహుల్.. ఆరు గ్యారంటీలపై సమాధానం చెప్పే దమ్ముందా

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

రుద్రంగి, నవంబర్5: కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ ఏం ముఖం పెట్టుకొని తెలంగాణకు వస్తున్నారని, వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని, వాటిపై సమాధానం చెప్పే దమ్ముందా..? అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, రాష్ట్ర నాయకుడు చెన్నమనేని వికాస్‌రావుతో కలిసి ₹22లక్షల ఎంపీ నిధులు, ఈజీఎస్ నిధులతో వెజిటేబుల్ మార్కెట్, మరుగుదొడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. స్థానిక లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బతుకమ్మకుంట రోడ్‌లో ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పిన తర్వాతే రాహుల్ తెలంగాణకు రావాలన్నారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమిటీ చెర్మన్ కొమురె శంకర్, బీజేపీ నేతలు పాల్గొన్నారు.



రుద్రంగిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కేంద్ర మంత్రి సంజయ్

కోనరావుపేట, నవంబర్ 5: మామిడిపల్లి శ్రీ సీతారామస్వామి ఆలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు స్వామివారి కండువా కప్పి సన్మానించారు. అనంతరం మల్కపేటలో మున్నూరుకాపు సంఘం సభ్యులు సన్మానించారు. ఇక్కడ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి చెన్నమనేని వికాస్‌రావు, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు, రాష్ట్ర కిసాన్‌మోర్చా నాయకుడు మిర్యాల పురుషోత్తంరావు, పార్టీ మండలాధ్యక్షుడు గొట్టె రాంచంద్రం, బీజేవైఎం జిల్లా ఉపాధ్యాక్షుడు మిర్యాల కర్ బాలాజీ, మాజీ జడ్పీటీసీ పల్లం అన్నపూర్ణ, తదితరులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

వీర్నపల్లి, నవంబర్ 5: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-17 విభాగంలో అరుణ్, అండర్-14 విభాగంలో త్రిలోచన పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పీడీ ప్రతాప్‌కుమార్‌ను ప్రిన్సిపాల్ అభినందించారు. ఇక్కడ ఉపాధ్యాయులు అనూష, సరిత, తదితరులు ఉన్నారు.